కర్తవ్యం నిర్వహించకుండా, ఊరకే తిట్టే టీచర్ లాంటివారా? ట్యూషన్స్ వ్యాపారం సాగించే మాష్టారులాంటివారా? డబ్బుతో విద్యను కొనదలుచుకొనేవాళ్ళా? ఎవరిందులో యూస్‌లెస్ ఫెలోస్ అని ఆలోచించే "యూస్‌లెస్ ఫెలో" కాని అమ్మాయి కథ.




“మీలో ఫస్ట్‌క్లాస్ వస్తుందని ఎవరికి నమ్మకంగా వుందో లేచి నిలబడండి.” అకస్మాత్‌గా క్లాసు టీచర్ అడిగారు. “మన ముగ్గురం నిలబడదామా?” వసంత, స్వప్నతో అంది. వద్దన్నట్టుగా తలాడించింది స్వప్న. పద్మ కూడా ఏమీ మాట్లాడలేదు. “మీరింత పిరికివాళ్ళేమిటి? ఒక్కళ్ళకీ ఆ విశ్వాసం లేదా?” క్లాసంతా మౌనంగా వుండటం చూసి హేళనగా టీచరు ప్రశ్నించారు. చటుక్కున ఉమ లేచి నిలబడింది. “వెరీ గూడ్! అలా వుండాలి” ప్రశంసాపూర్వకంగా చూశారు. తర్వాత ఫస్ట్ డెస్క్ మీద కూర్చునివున్న స్వప్న, పద్మ, వసంతనూ వుద్దేశించి.... “ఏం మీరు నిలబడలేదే? మీకు ఆ నమ్మకం లేదా?” అని అడిగారు. అసలు సాధారణంగా ఆ క్లాసుకు ఫస్ట్, సెకండ్, థర్డ్ లుగా ఇంచుమించుగా వాళ్ళే వస్తారు. స్వప్న చెప్పింది. “ఎలా నిలబడమంటారు టీచర్? వ్రాయబోయేది పబ్లిక్: మాకేమో గ్రామర్ అసలు రాదు. నేర్చుకోవడానికి కూడా ఇపుడు టైం ఎక్కడిది? ఎగ్జామ్స్ త్వరలో వస్తున్నాయి కదండీ!” టీచరు ముఖం క్షణకాలం నల్లగా మాడింది. ‘యూస్‌లెస్ ఫెలోస్! ఎంత చెప్పినా చెవ్వలేదనే....’ మనసులోనే విసుక్కుని “ఉమకందరూ క్లాప్స్ కొట్టండి!” అన్నారు. ఒక్కసారిగా క్లాసంతా క్లాప్స్‌తో మారుమోగిపోయింది. ఒక్క స్వప్నే కొట్టలేకపోయింది. “ఏం నీవు కొట్టలేదే?” తీక్షణంగా అడిగారామె. “టీచర్! అన్న ప్రకారం ఉమని ఫస్ట్ రానియ్యండి. నెక్స్ట్ మళ్ళా స్కూలుకి వచ్చినపుడు తప్పనిసరిగా కొడతాను.” దృఢంగా చెప్పింది స్వప్న. “యూ.... యూస్‌లెస్ ఫెలో! పొగరువుంది. నువ్వు ఏమిటో అనుకుంటున్నావు కానీ, నీలా పొగరున్న వాళ్ళు ఏమీ చెయ్యలేరు. నేను చూస్తాగా నీవు ఎగ్జామ్స్ ఎంత బాగా వెలగపెడతావో?” కోపంగా అని, “యూస్‌లెస్ ఫెలో! అసలు నువ్వు ఈ పిరియడంతా నిలబడు.” టక్కున లేచి నిలబడింది స్వప్న. ఆ తర్వాత టీచరు పిల్లల అవిధేయతను గురించి చాలాసేపు లెక్చరు ఇచ్చారు. “యూస్‌లెస్ ఫెలోస్! మీరెందుకు పనికి వస్తారు?” పీరియడవగానే తిట్టుకుంటూ వెళ్ళిపోయారు. తెలుగు టీచర్ వచ్చారు. ఆమె కూడా పరీక్షల గురించి చెప్పి, “బాగా చదువుకోవాలి. మీరు పరీక్షలలో ఒకరికొకరు బాగా సాయం చేసుకోవాలి. మీకు వచ్చింది, రాని పిల్లలకు చెప్పాలి.” పద్మ వెంటనే అడిగింది. “మరి టీచర్! వాచర్ పట్టుకుంటే....?” ఆ ప్రశ్నకు టీచర్‌కి చాలా కోపం వచ్చింది. “పద్మా! నీకు చాలా వక్రబుద్ధివుందే. నీవు ఇంక ఎలానూ, ఎందులోనూ రాణించలేవు” పద్మ మనసు

చిన్నబోయింది. తెలుగు గురించే టీచర్ ఇలా చెబుతున్నారు. మాతృభాషే కదా? స్వంతంగా వ్రాసేలా నేర్పకూడదూ?" మనసులోనే అనుకుంది స్వప్న.

"ఉమకన్నా తీసిపోయామా? నిలబడవలసింది మనమూను." ఉమకు క్లాప్స్ కొట్టినందుకు జెలసీ ఫీలయి కోపంగా స్వప్నను అడిగింది వసంత అవుట్ బెల్ లో గ్రౌండ్ లో. పద్మకూడా అక్కడేవుంది. "క్లాసు వస్తుందని నీకు నమ్మకంగా వుందా?" నెమ్మదిగా అడిగింది స్వప్న. "ఎందుకు రాదు? ప్రయివేట్ చెప్పించుకుంటున్నానుగా!" 'నాకు రాకపోతే ఎవరికి వస్తుంది' అన్నంత ధీమాగా అంది వసంత. "మరి నువ్వు లేచి నిలబడలేకపోయావా?" 'మనం ముగ్గురం ఫ్రెండ్సం. మీరు లేవంది 'తయ్'మంటూ నేనెలా లేస్తాను?" ముఖం చిట్లించుకుని నిష్ఠూరంగా అంది. "వసూ! మనకు ఇక్కడ ఫస్టులు వస్తే రావచ్చు. ఎందుకంటే క్వశ్చన్ పేపర్ సెట్ చేసేది మన టీచర్స్. ప్రతీ ఎగ్జామ్ ముందూ మనకు 'ఐ.ఎమ్.పీ'లు చెబుతారు. మనం వ్రాయబోయేది పబ్లిక్! ఎలా వుంటుందో ఏమో! అలాంటప్పుడు...." ఆ పిల్లకు ఇంకా పూర్తవకుండానే బెల్ మ్రోగింది. ఆ పీరియడ్ పి. ఎస్. వీళ్ళు లోనికి వెళ్ళేసరికే టీచర్ వచ్చేశారు. "మే ఐ కమిన్?" ముగ్గురూ ఒక్కసారే అడిగారు. టీచర్ 'యస్' అని పూర్తిగా అనకుండానే వచ్చి కూర్చున్నారు. టీచర్ వరుసగా క్వశ్చన్స్ అడుగుతున్నారు. ఉమ తప్పు చెప్పింది. "ఇలా చదివితే నీవు ఎమ్. ఎస్.కి వెళ్తావు తెల్సిందా? ఒకసారి ఎమ్. ఎస్. వెళితే చచ్చినా రాలేవు. అలా ఎమ్. ఎస్., ఎమ్. ఎస్. కంటిన్యూ చేస్తావు." "టీచర్! ఇందాకనే ఫస్ట్ క్లాసు వస్తుందని నిలబడి క్లాప్స్ కొట్టించుకుంది. అప్పుడే అలా అనేయకండి టీచర్?" స్వప్న నవ్వుతూ, చనువుగా అంది. ఓ.... ఐ సీ?" టీచర్ కళ్ళెగురవేశారు. "ఎమ్. ఎస్. అంటే ఏమిటీ?" "పద్మ గుసగుస "ఎమ్. అంటే మార్చ్, ఎస్. అంటే సెప్టెంబర్ మార్చి పోతే సెప్టెంబరు. సెప్టెంబరు పోతే మళ్లా మార్చి.... అలాగన్న మాట?" స్వప్నా! స్టాండప్! క్లాస్‌లో కబుర్లేమిటి?" తీక్షణంగా చూశారు టీచరు. స్వప్న నిలబడింది. పద్మ తప్పుచేసినదానిలాగా బాధగా స్వప్నవైపు చూసింది.

ఇంక ఫోర్త్ పీరియడ్ హిందీ. టీచర్ రాలేదు. బహూశా.... ఇంటికి పోవచ్చుని అనుకుంటూ వుంటే హెచ్. ఎమ్. గారు వచ్చారు. "నమస్తే టీచర్!" లేచి నిలబడుతూ పిల్లలంతా ఒక్కసారిగా అలవాటు ప్రకారంగా స్వాగతవాక్యం పలికారు. "సిట్ డౌన్" చేత్తో సైగ చేశారామె. అంతా కూర్చున్నారు. "ఈ పూట టీచర్ రాలేదు, ఆమె మీతో చూచి వ్రాత వ్రాయించుతారా?"-"రాయించుతారండీ!" "అయితే మీ వ్రాత బుక్స్ నాకు చూపండి" పిల్లలు వరుసగా చూపించసాగారు. పావని అలా వుండిపోయింది. 'ఏం పావనీ! నీవు చూపించవే?' 'నేను కొనలేదండీ!' 'వ్హాట్! కొనలేదూ? డబ్బున్న వాళ్ళే ఇలా కక్కుర్తి పడితే ఎంతసహ్యం?" అసలే తనకులేదని టీచర్ ఏమైనా అంటారేమోనని భయపడింది పావని. టీచర్ రాలేదంటే హాయిగా వూపిరి పీల్చుకుంది. H.M. గారు వస్తే మటుకు ఏం? ఏదో బాతాఖానీ!" అనుకుంది. తీరా ఆమె బుక్స్ చూపమన్న


అమృతాంజన్
లిమిటెడ్‌వారి
విశిష్ఠమైన
ఆముదము

శుద్ధిచేసినది.
వాసనలేనిది.




మూడు సైజులలో లభిస్తుంది:
50 మిలి
100 మిలి
200 మిలి

OBM 3270 A TG

అమృతాంజన్ ఆముదము

ప్పుడే దడ పటుకుంది ఆ దడ ఆ పిల్ల దగ్గరకు వచ్చేసరికి అదొక మొండి ధైర్యంగా మారింది. తీరా మేడమ్ అలా అనేసరికి అదొక పిరికితనంగా ఫీలయింది. వెంటనే రోషంకూడా వచ్చింది. "ఇంత మందిలో తనని పట్టుకుని ఇలా అంటుందా?" గిర్రున నీరు తిరిగింది కన్నులలో. మేడమ్ మటుకు ఇంక పట్టించుకోలేదు. మొత్తానికి ఆ పూట స్కూలు వదిలేశారు. దారి పొడవునా పావని అంటూనేవుంది. "నన్ను పట్టుకుని అలా అంటుందా? దీనికెంత పొగరు? మేం తల్చుకుంటే ఏమైనా చెయ్యగలం. దీని వుద్యోగమే పీకించెయ్యగలం. వుద్యోగం ఏమిటి ఖర్మ. శాల్తీనే మాయం చెయ్యగలం. ఏమిటో అనుకుంటుంది. ఇది వచ్చి ఎక్స్క్యూజ్ చెప్పేవరకూ నేను స్కూల్‌కి రాను. మాకేం చదువుకోవలసిన అవసరమే లేదు. ఏదో నాలుగు అక్షరం ముక్కలకోసమని కానీ....." కూతురి ఎర్రబడిన ముఖం చూసి 'ఎండలో నడిచి వచ్చిన మూలంగా' అనుకుని, "ఈవాళ రంగన్న రాలేదమ్మా! అందుకే గుర్రంబండి పంపలేదు. మరి రిక్షా ఎక్కి రాలేకపోయావా?" ఆప్యాయంగా అడిగింది వాళ్ళమ్మ. పావని ఏం మాట్లాడలేదు. స్కూల్లో జరిగింది చెప్పటానికి ధైర్యం చాలడంలేదు. ఫ్రెండ్స్‌తో అలా అందేకానీ, టైమ్ గడిచే కొలదీ 'చెప్పవచ్చులే, చెప్పవచ్చులే అనుకుంది. కానీ.... చెప్పలేకపోయింది, 'స్కూలుకి వెళ్ళవేం?' అని అమ్మ అడగలేదు. ఆ మర్నాడు కూడా రంగన్న రాలేదు. ఆ తరువాత రోజు పావనికి స్కూలుకి వెళ్ళక తప్పలేదు. 'ఎవరయినా ఏమన్నా అడుగుతారేమో!' అని భయపడిందికానీ. ఎవరూ ఏమీ అడగలేదు. 'హమ్మయ్య!' అనుకుంది పావని.

ప్రీపబ్లిక్ దగ్గర్లోనే. క్లాస్ టీచర్ బోల్డు బుక్స్ పట్టుకొచ్చి గ్రామర్ చెప్పటం మొదలుపెట్టారు. 'టీచర్ ఇది అర్థం అవలేద'ని ఎవరయినా అంటే "యూస్‌లెస్ ఫెలోస్ చెప్పింది అర్థం చేసుకోలేరు. అవతలా టైం లేదు. మీరు పాసవలేరు. అసలు మీకు ఎవరూ చెప్పలేరు. అయినా మీకు చెప్పినా, చెప్పకపోయినా మా జీతాలు మాకు వచ్చేస్తాయి. వూర్కోలేక చెబుతాం కానీ. ఏమిటీ? మీరు యూస్‌లెస్ ఫెలోస్. మిమ్మల్నెవరూ బాగుచెయ్యలేరు. "ఇలా వుండేదామె ధోరణి. ప్రీపబ్లిక్ అయిపోయింది. పిల్లలంతా పార్టీ చేసుకున్నారు. "మేం ఏదైనా అంటే మీరు చెడుగా తలచవద్దు. ఏమైనా అన్నామంటే మీ మేలు గురించే అంటాము. మీరు బాగా చదువుకుని మంచి అభివృద్ధిలోకి రావాలనే మాకోరిక. చక్కనినడవడితో స్కూల్‌కి, పేరెంట్స్‌కి మంచి పేరు తేవాలి మీరు." H. M. గారి ప్రసంగంలో ఆమె అంటే గౌరవ భావంతో పిల్లల మనస్సులు నిండిపోయినాయి. "యూస్‌లెస్ ఫెలోస్! వీళ్ళు అర్థం చేసుకుంటారేమిటీ? అయినా, ఈవిడదంతా చాదస్తం కానీ. చదువు చెప్పేడపుడు ఏమన్నా ఎందుకు అనకూడదూ?" క్లాస్ టీచర్ గొణుగుడు స్పష్టంగా విన్న స్వప్న. "ఈవిడింతే ఇంక మారదు" అనుకుని నిట్టూర్చింది. మొత్తానికి పార్టీ బాగా జరిగింది. ఒక్క ఫోటోయే తీయించుకోలేకపోయారు. క్లాస్ లీడర్ స్వప్న "ఫైన్" డబ్బులవీ క్లాస్ టీచర్‌కి ఇచ్చేసింది. పరీక్షలు దగ్గరికొస్తున్నాయి. స్వప్న దీక్షగా చదువుతుంది ఆ పిల్లకు పబ్లిక్ ఎగ్జామ్స్ అంటే ఒక విధమైన భయం పట్టుకుంది. టీచర్ తిట్టినట్టుగా తను "యూస్‌లెస్ ఫెలో" అయిపోదుగా? తను పాస్ అయితేనే ఇంకా చదివించుతారు ఇంట్లో. తనకు చదువంటే చాలా ఇష్టం! మరి ఎలా ? కనీసం ప్రయివేట్ పెట్టించుకునే స్తోమత కూడా లేదు. ఈ టెన్త్ తను గట్టెక్కగలదా?

మళ్ళీ పది రోజుల తర్వాత స్కూల్లో పరీక్ష వ్రాయబోయే విద్యార్థినిగా అడుగుపెడుతూ చిత్రమైన అనుభూతిని పొందింది స్వప్న. వాళ్ళ స్కూలు ఇంకా చాలా స్కూల్స్‌కి సెంటర్‌గా ఇచ్చారు. గరల్స్ హైస్కూలయినా బాయిస్ కూడా వచ్చారు. "బాప్‌రే" అనుకుంది. తన నెంబర్ ఎక్కడుందో? ఒక వైపున భయం. ఆతురతగా వున్నా తమాషాగా అనిపించింది. స్వప్న ప్రక్కనే పద్మ! వసంత ఈ రూమ్ కాదు. బయటకు వస్తూ తృప్తిగా ఫీలయింది. అప్పుడే వచ్చిన పద్మతో "పద్మా! నువ్వా. నేనూ ఒకచోటనే" సంతోషంగా చెప్పింది. టైం గడిచింది. బెల్ కొట్టాడు. ఎంత చదివినా ఇంకా చదవాలనే. బుక్స్ బయటపడేసి కంగారుగా లోనికి వెళ్ళారు.

క్వశ్చన్ పేపర్ అందుకుంటున్న స్వప్న చేతులు కొద్దిగా కంపించినయి. తను ఎలా వ్రాయగల్గుతుంది? పేపర్ చదువుకున్న స్వప్న నిజంగానే భయపడింది. తను చదివినని చాలా మటుకూ రాలేదు. అయితే పద్మ హెల్ప్ చేసింది. అలానే పద్మకి రానివి స్వప్నకు వస్తే నిస్సంకోచంగా చెప్పింది. 'గుడ్డిలో మెల్ల పర్వాలేదనుకుంటూ' బయటకు వచ్చారు. వసంత కనబడింది. "వసూ! ఎలా వ్రాసేవే?" ' "దంచేశాను. ప్రయివేట్ మాష్టారు చెప్పినవే వచ్చాయి." ముగ్గురూ గ్రౌండులో కూర్చున్నారు. అయిపోయిన ఎగ్జామ్‌లోదే ఒక క్వశ్చన్ ఆన్సర్ బట్టీ పట్టసాగింది వసంత. "అదేమిటి? రేపటిది


WHEN NATURE FAILS

మరింత ఎత్తు. పొడుగు కాగలరు 2 నుండి 8 అం. వరకు పూచీ.

H New Super eight For Super Heightness)

మీరూ పొడుగు పెరగదలచుకుంటే ప్రపంచ ప్రఖ్యాతి పొందిన మా హైటెక్స్ HYTEX ఔషధాన్ని వాడండి. వయోపరిమితి లేదు. స్త్రీలు పురుషులు కూడా పుచ్చుకోవచ్చు. HYTEX is a great name and meant for popu-lar people I phail (2) TAB. S) Rs.7-50 advance By M.O. 3 Phails (60 Tabs. Rs. 15/- money order by advance.

M/s London Commercial Coy
Beat No I, House No 3883 X
Ambalacantt—133001 N. I)
Correspond in English (AJW 10/78)

ఉచితం ఉచితం ఉచితం

తెల్లమచ్చలు

ఏ రకం తెల్లమచ్చలైనాసరే వాని రంగు మరియు ఎర్రమచ్చలరంగు మా ప్రఖ్యాత ఔషధం "డాగ్ వినాశక్" వాడిన యెడల మూడు దినములలో మారును. అటుపైన మామూలు చర్మంవలె నుండిపోవును. ప్రచారం కొరకు 1 సీసా మందు ఉచితంగా పంపెదము. వెంటనే వ్రాయండి Address :

Samaj Kalyan (R. L. 78)
(P.o) Katri Sarai (Gaya)

REGD.

SEALED PACKING
AVAILABLE AT ALL CHEMISTS

Mfrs: SEENU & CO., MADRAS-21

చదవక అయిపోయిందెందుకూ? టైం వేస్ట్‌కదా?" ఆశ్చర్యంగా అడిగింది స్వప్న." కాదే. ఇది సమంగా వ్రాయలేదు అక్కడక్కడా తప్పులు వచ్చాయి. ఒక వేళ మాష్టారు అప్పజెప్పమంటే.... తప్పులు రాకుండా వుండేందుకు."

మళ్ళా తన పనిలో నిమగ్నమయింది. పావని వచ్చింది. "ఎలా వ్రాశావే?" అతిశయంగా నవ్వింది. "నాకు కనీసం సెకండ్ క్లాసయినా వస్తుంది. మేం ఎలాగైనా పాసవగలం." "మంచిదే" తల పంకించి వచ్చేసింది. "వక్రబుద్ధి' అని తిట్టారుకదా టీచర్" అని పద్మ ఒక పేపర్ ఎత్తి వెనుకనున్న స్వర్ణకి చూపిస్తూ వుంటే వాచర్ కోప్పడ్డారు. "నిన్ను బయటకు పంపేస్తాను జాగ్రత్త! అసలు నిన్ను అట్టెవరు తెమ్మన్నారు?" మొత్తానికి ఎగ్జామ్స్ అయిపోయాయి. చివరి పరీక్ష వ్రాసి బయట అడుగుపెడుతూ అనుకుంది స్వప్న. "ఇంగ్లీష్ కాస్త డౌట్‌గావుంది. మిగిలినవన్నీ బాగానే వ్రాశాను." ఎగ్జామ్స్ అవనంతవరకూ ఎగ్జామ్స్ ఎప్పుడా? అని నిరీక్షణ. ఇపుడు రిజల్ట్స్ కోసం నిరీక్షణ! నెలపైన అయింది. ఇంకా రిజల్ట్స్ రాలేదు. ఆనాడు పద్మ పరుగెత్తుకుని వచ్చింది- "స్వప్నా.... స్వప్నా...." ఆయాసంతో మాట్లాడలేక పోతుంది. గ్లాస్‌తో చల్లని నీళ్ల తెచ్చి ఇచ్చింది స్వప్న. ఒక్క గుక్కలో త్రాగేసి "నువ్వూ. నేనూ ఫస్ట్ క్లాస్‌లో పాసయ్యాం" వూపిరి పీల్చకుండానే చెప్పేసింది. "పద్మా!" అరచినట్టే అంది. "నిజమేనా?నిజమేనా పద్మా! .... లేక....లేక.. జోక్ చేస్తున్నావా?"-"లేదు స్వప్నా! మా అన్నయ్య చూశాడు. నేను మళ్ళా పంపాను."-"మరి వసంత?" "అన్నయ్యకు నెంబరు తెలియదు. కనీసం పేపరయినా తేలేదు. నేను ఇలా వచ్చేశాను."- "సరే అయితేవుండు." పరుగెత్తినట్టు నడిచి వెళ్లింది ప్రక్క వాటాలోకి "మామయ్యగారూ! మా రిజల్ట్స్ ఈవాళ పేపర్లో వచ్చాయట. కాస్త పేపర్ తెచ్చిపెట్టరా?" ఆయన భోంచేసి పడుకోబోతున్నారు. వెంటనే బట్టలు వేసుకుని బయలుదేరారు ఇంకో అరగంటలో పేపర్ వచ్చింది. "ఎంతండీ పేపరూ?"ఇంత ఆయన రెండు చేతులతోనూ చూపించి, మళ్ళా "మా ఇంట్లో అయితే మేం తెచ్చుకోమా? ఏకంగా పార్టీ ఇద్దువుగానిలే." వెళ్ళిపోతూ అన్నారు. మరోసారయితే వదిలేదికాదు కానీ.... ఇపుడు మరేం అడగలేదు, ఉమ సెకండ్ క్లాస్‌లో పాసయింది. వసంత, పావనీల నెంబర్స్ ఎక్కడా లేవు. ఆర్డినరీగా ముగ్గురు పాసయ్యారు. మొత్తం


NO AGE LIMIT!
VERY LOW FEE!

GOLDEN OPPORTUNITY!

NO COLLEGE ATTENDANCE!
FINE RESULT!

CLASSES COMMENCE ON : 10-11-1978

1. M. B. A., M. B. M., A .M.I. B.M., L.L.B
(Any Degree Holders are eligible)
2. MYSORE B. A., B. Com. & M. A.,
(No previous School study or College study required)
3. Com. UNIVERSITY - INTER. D.Com, B. Com, B. Com (Hons) & M. Com.
(S.S.L.C, Kerala Compartmental S. S.L.C, MATRIC, S. S. C., H. S. C., P.U. C. Passed or failed are allowed.
4. AGRA B.A. & B. Com.
(Two sittings)
5. ACCOUNTANTS & AUDITORS B.Ed.
(Any Degree Holders are eligible)
6. INTER ARTS, COMMERCE & P.U.C
(S.S.L.C., S.S.C., H.S.A. Passed are eligible)
7. ANDHRA MATRIC
(No Previous School study required)
8. HOMOEOPATHY.
9. ACCOUNTANCY. 10. PREMATRIC
11. SERVICECOMMISSION

EFFICIENT CORRESPONDANCE COURSES! GUARANTEE CERTIFICATE WILL BE ISSUED!!

POPULAR & EFFICIENT INSTITUTE IN THE WORLD!

Recognised & Affiliated by I. A. E., I. B. A. M. & Com UNIVERSITY
For ful particulars please apply with Rs 2/- by M.O.

SRI MURUGAN TUTORIAL INSTITUTE

[Estd : 21-3-1952 Govt Regd No. : 3072]

H.o : RISHIVANDIYAM, PIN : 606205, TAMILNADU.

BRANCHES : CEYLON, MALAYSIA, S. APRICA, MAVRITIUS, INDONESIA, MADRAS, SALEM, BOMBAY, DELHI, CALCUTTA & ANDAMAN.

తరు. చెప్పలేనంత నీరసం వచ్చింది స్వప్నకు. ముప్పయిముగ్గురికీ ఆరుగురా? "వసంత దగ్గరకు వెళ్దామా?" పద్మ ప్రశ్నకు తేరుకొని ఒక్కక్షణం ఆలోచించింది. "వద్దు పద్మా! ఇపుడు మనం వెళ్తే తనని హేళన చేసినట్టు బాధపడవచ్చు" నువ్వు వస్తే స్కూల్ రీ ఓపెన్ రోజునరా! ఒకసారి స్కూల్‌కి వెళ్ళి అలా ఫ్రెండ్సు అందరినీ చూపిరావచ్చు."

స్కూల్ తెరిచేది రేపే. ఆనాడు వసంత వచ్చింది. ఎలా పలుకరించాలో స్వప్నకు తెలియలేదు. వసంతే అంది. "కంగ్రాచులేషన్స్!" స్వప్న ఏమీ మాట్లాడలేదు "మన ముగ్గురిలో మీ ఇద్దరికయినా క్లాసులు వచ్చాయి అంతే చాలు" ఆ మాటలు వసంత మనస్ఫూర్తిగా అందో లేదో స్వప్నకు అర్థంకాలేదు. "నువ్వు కూడా పాసయితే బాగుండును వసూ!" బాధగావుంది. "పోనీలే యోగ్యత లేనప్పుడు. ఆఁ....అవును స్వప్నా! నీ బుక్స్ అమ్మేశావా?" "ఎందుకూ?" ఆశ్చర్యంగా చూసింది స్వప్న." నా బుక్స్ మా చుట్టాలమ్మాయి వాళ్ళ వూరు తీసుకుపోయింది. నేను పాస్ అవుతాననే ధీమాతో ఇచ్చేశాను. ఇపుడు........" "ఓ........అలానే ఇస్తాన్లే" "మాట పూర్తవకుండానే అంది స్వప్న. మర్నాడు పద్మతో కలిసి స్కూలుకి వెళ్ళింది. రూమ్‌లో H. M గారు, క్లాస్ టీచరూ వున్నారు. "మీ రిద్దరయినా ఫస్ట్‌లో పాసయినందుకు చాలా సంతోషంగా వుందమ్మా!" అలా అన్నా ఆమె కంఠంలో కించిత్ బాధకూడా లేకపోలేదు. ఆమె మళ్లా అన్నారు. "ఎయిటీన్ పర్సెంట్ కూడా రాలేదు. అదే నాకు బాధగా వుంది "క్లాస్ టీచర్ కోపంగా అన్నారు." యూస్‌లెస్ ఫెలోస్ చదవరండీ! ఇయరంతా కష్టపడి చెప్పినా అర్థం చేసుకోలేరు. వీళ్ళయినా పాసయ్యాం అనుకుంటున్నారుకానీ, ఏదో లక్ వుండి. లేకపోతే వీళ్ళూ అంతే యూస్‌లెస్ ఫెలోస్!" 'టీచర్! మమ్మల్నిలా యూస్‌లెస్ ఫెలోస్!' అని పదేపదే ఎందుకు తిడతారు? మేం యూస్‌లెస్ ఫెలోస్‌మని తెల్సివున్నప్పుడు మమ్మల్ని పనికివచ్చే వాళ్ళుగా చెయ్యవచ్చుగా! టీచర్! మీ విద్యాబోధనా విధానంలో మార్పుతెండి గ్రామర్‌కి టైం కేటాయించండి. పిల్లలతో బట్టీపట్టించటంకాదు. చూడకుండా వ్రాయించండి. వాళ్ళు కాపీలుకొట్టకుండా చూసే బాధ్యత మీది. అప్పటికీ వాళ్ళు అలానే వుంటే అప్పుడు తిట్టండి. "యూస్‌లెస్ ఫెలోస్" అని. అంతేగానీ ముందే మమ్మల్ని అలా అని మీచేతకానితనం నిరూపించుకోవద్దు. "స్వప్న మనసు కోపంతో వుడికిపోయింది. కానీ....పెదవిదాటి ఒక్క మాటకూడా బయటకు రాలేదు; కారణం: ఇన్నేళ్ళూ ఆమెతో వున్న అనుబంధం! ఈనాడు స్కూల్‌కి, తనకీ ఏమీ సంబంధం లేకపోవచ్చు. కానీ....ఆమె తన క్లాస్ టీచర్!" అలా చూస్తావేం స్వప్నా?" తేరుకుంది అప్పటికి. కాస్సేపటికి పద్మతో ఇంటికి వెళుతున్న స్వప్న మనసులో జవాబులులేని ప్రశ్నలు కదిలాయి. "మీరు యూస్‌లెస్ ఫెలోస్" అని తిట్టే టీచర్‌కి తాము పనికి వచ్చేవాళ్ళుగా చెయ్యలేకపోయారుకదా? ఆవిడకు చేతనయిన పని ఆమె చెయ్యలేకపోయారు కదా? మరి అలాంటప్పుడు యూస్‌లెస్ ఫెలోస్ ఎవరూ? టీచర్‌లాంటి వాళ్ళు కారా?" ట్యూషన్ వుంటే చాలు. ఎందుకోసం క్లాస్ రాదని "డబ్బాలు"కొట్టి పరీక్షలలో స్వయంగా తను బాగా రాయలేక పోయినా బయటకివచ్చి కంఠతాపట్టే వసంతలాంటి వాళ్ళు యూస్‌లెస్ ఫెలోసా? లేక ఆమెకు ఆ భావం కల్గించి, తర్వాత పరీక్షకోసం టైం నష్టపడేలా ప్రవర్తించిన ట్యూషన్ మాష్టారులాంటి వాళ్ళు యూస్‌లెస్ ఫెలోసా? "డబ్బుంటే ఏమైనా చెయ్యగలం! క్లాస్ ఎవరికోసంరాదు?"అని అతిశయం ఒలకబోసి ఫెయిలయిపోయిన పావని లాంటి వాళ్ళు యూస్‌లెస్ ఫెలోసా? లేక ఆమెకు అలాంటి భావం కల్పించిన ఆ పిల్ల వెనుక పెద్దవాళ్ళు యూస్‌లెస్ ఫెలోసా? ఎవరు? ఎవరు యూస్‌లెస్ ఫెలోస్? హూ ఆర్ ది యూస్‌లెస్ ఫెలోస్?" "చాలా మౌనంగా నడుస్తున్నావు. ఏమిటి ఆలోచిస్తున్నావ్?" పద్మ పలకరింపుకి వులిక్కిపడింది స్వప్న. పద్మవైపు చూసి స్నేహంగా నవ్వింది. "పద్మా! ఏది ఏమైనా టీచర్ అన్నట్టు నేను "యూస్‌లెస్ ఫెలో"ని కాను. నేను బాగా చదువుకుంటాను. కానీ, ఒకటి.... ఈ ప్రపంచంలో ఎవ్వరూ "యూస్‌లెస్ ఫెలోస్" కారు. కానీ, అధికారానికీ, అహంకారానికీ, అతిశయానికీ పోయి వాళ్ళ బాధ్యతలు విస్మరించి కర్తవ్యం మరిచి కొందరు "యూస్‌లెస్ ఫెలోస్"గా తయారవుతూ వుంటారు. వాళ్ళను చూసి మనం కోపం తెచ్చుకోకూడదు. జాలిపడాలి. టెన్త్ వరకూ చదివినందుకు మనం నేర్చుకున్నపాఠం ఇది!" పద్మ ఆయోమయంగా చూసింది. "ఇంతకీ ఎవరే ఆ యూస్‌లెస్ ఫెలోస్?" కుతూహలంగా అడిగింది. అప్పటికి తెల్సివచ్చింది. స్వప్నకు తనేం మాట్లాడిందీనూ. "నీకు అర్థంకాలేదులేవే, అసలు నాకేసమంగాఅర్థం కాలేదు. ఎవరు యూస్‌లెస్ ఫెలోసో? హూ ఆర్ ది యూస్‌లెస్ ఫెలోస్ అని ప్రశ్నించుకుంటే...." నవ్వేస్తూఅంది స్వప్న.

నాకు నచ్చినవి, మా శ్రీమతి మెచ్చినవి
విమల్‌వారి షూటింగులు, షర్టింగులు
హుందాగల దుస్తులలో పండుగ వైభవం వెల్లివిరిసింది.
అందమైన వస్త్ర సంపదకు—
VIMAL
A RELIANCE PRODUCT
విమల్ షోరూం ఆరాధన
కొత్తగూడెం.
(శ్రీ లక్ష్మి వారి అనుబంధ సంస్థ)